ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -82 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 4 జులై 2025

# గేమ్‌చేంజర్‌గా డిజిటల్ నెర్వ్ సెంటర్

**కుప్పంలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

- టాటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్ ఏర్పాటు
- ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్, నిరంతర పర్యవేక్షణ
- ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్ల అనుసంధానం
- వర్చువల్ విధానంలోనూ వైద్య నిపుణుల సలహాలు, సూచనలు
- దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తరించాలని ప్రభుత్వ ప్రణాళిక



**కుప్పంజులై 3 రిపబ్లిక్ న్యూస్:-**
ఏపీలో ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించారు. ప్రముఖ సంస్థ టాటా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచి, వైద్య సేవలను మరింత సులభతరం చేయనుంది. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో మిగతాది 2లో...

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు



**న్యూఢిల్లీ,జులై 03 ( రిపబ్లిక్ న్యూస్ ) :** భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. మిగతాది 2లో...

## దశాబ్దాలుగా రాయచోటిలో మకాం..



**రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన పోలీసులు**
**పేలుళ్ల కుట్రలకు ఉపయోగించే ఇఐడి స్వాధీనం**
**ఉగ్రవాదులకు సహకరించిన వారిపై ఆరా**
**-కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడి**

**అన్నమయ్యజులై 3 రిపబ్లిక్ న్యూస్:-**
జిల్లా కేంద్రమైన రాయచోటిలో దశాబ్దాలుగా సాధారణ జీవితం గడుపుతున్న ఇద్దరు వ్యక్తుల ముసుగు తొలగడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'అల్ ఉమ్మా' ఉగ్రవాద సంస్థకు చెందిన ఈ ఉగ్రవాదుల నివాసాల్లో పోలీసులు జరిపిన సోదాల్లో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఏకంగా 20 కిలోల బరువున్న సూట్‌కేస్ బాంబు లభ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. దేశంలోని మూడు మహానగరాలపై దాడి చేసేందుకు వీరు ప్రణాళికలు రచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మిగతా 2లో...

## తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త న్యాయమూర్తులు

**సుప్రీంకోర్టు కొలీజయం నుంచి కీలక సిఫారసులు**
**ఏపీ హైకోర్టుకు తుహిన్ కుమార్ పేరు ప్రతిపాదన**
**తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీల పేర్లు ఖరారు**
**జూన్ 2న సమావేశంలో కొలీజయం నిర్ణయం**




**న్యూఢిల్లీ,జులై 03 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులలో కొత్త న్యాయమూర్తుల నియామకానికి మార్గం సుగమమైంది. ఇరు రాష్ట్రాల హైకోర్టులకు కలిపి మొత్తం ఐదుగురు కొత్త జడ్జీల పేర్లను సుప్రీంకోర్టు కొలీజయం సిఫారసు చేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజయం కీలక నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే, తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తుల పేర్లను కొలీజయం ప్రతిపాదించింది. వీరిలో సుద్దాల చలపతిరావు, గాడి ప్రవీణ్ కుమార్, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహిద్దీన్ ఉన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా తుహిన్ కుమార్ పేరును సిఫారసు చేయడం జరిగింది. జూన్ 2వ తేదీన జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజయం ఈ ఐదుగురి పేర్లను ఖరారు చేసి, వారి నియామకం కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపింది. కేంద్రం ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులతో వీరి నియామకాలు అధికారికంగా ఖరారు కానున్నాయి.

# ఫ్యూచర్ సిటీ దేశానికి ఫ్యూచర్

**మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్**




## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

- చికిత్స కోసం యశోదాలో చేరిక




## "నేను తప్పు చేయలేదు"..

## సిట్ కస్టడీకి వెళ్తూ జైలు వద్ద చెవిరెడ్డి కేకలు

**లిక్కర్ కేసులో మూడో రోజు సిట్ కస్టడీకి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**
**జైలు నుంచి తరలిస్తుండగా "నేను తప్పు చేయలేదు" అంటూ కేకలు**
**తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపణ**




# రిపబ్లిక్ న్యూస్ ఎఫెక్ట్

**పడకేసిన పారిశుధ్యం పై స్పందించిన అధికారులు**


యాలాల మండలంలో
పడకేసిన పారిశుధ్యం
-అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం
-చెత్తను ఎత్తివేయక చెత్తను కాల్చి వేస్తున్నారు
-పర్యవేక్షణ లేని అధికారులు

యాలాల జూలై 2 (రిపబ్లిక్ న్యూస్)
యాలాల మండల కేంద్రంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం దర్శనమిస్తుంది. మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి ఉంటే గ్రామాలలో పరిస్థితి ఎలా ఉంటుందని మండలానికి వచ్చి పోయే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో గత నెలరోజులగా చెత్తాచెదారం తొలగించకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి ఉండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం లో ఈ విధంగా చెత్త చెదారం తొలగించకపోవడంతో దోమలు ఈగలు పందులు ఎక్కువ గా అయ్యి ప్రజలకు అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని వాపోతున్నారు. కొన్నిచోట్ల చెత్తాచెదారం తొలగించకుండా చెత్తను తగలపెట్టడం జరుగుతోందని ఆరోపించారు. ఇలా తగలపెట్టడం వల్ల కొద్ది చెత్త రోడ్లపైకి వచ్చి కార్యాలయం చుట్టూ పేరుక పోతుంది. మండల కేంద్రంలో ఉన్న బ్యాంకుకు రెవెన్యూ కార్యాలయం ముందు కూడా చెత్తాచెదారం పేరుకపోయింది నిత్యం ప్రజలు వివిధ పనుల నిత్యం వచ్చినవారు చూసి మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి నెలకువడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో కూడా ఇదే తీరు కనిపిస్తుందని వాపోతున్నారు ఇకనైనా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**యాలాల జూలై 3 (రిపబ్లిక్ న్యూస్)**
యాలాల మండల కేంద్రం లో లోపించిన పారిశుద్ధ్యం అనే అంశం పై రిపబ్లిక్ న్యూస్ వార్త పై మండల అధికారులు స్పందించారు. గురువారం మండల పరిధిలోని చెత్త చెదారం అన్న ప్రదేశాలను పరిశీలించి వెంటనే చెత్తను తొలగించారు. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు మరోవైపు మిగితా ప్రదేశాల్లో గ్రామాల్లో ఉన్నటువంటి పారిశుద్ధం పై శ్రద్ధ వహించి చెత్తను తొలగించాలని , అంటు వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని పలు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

NEWS EFFECT

వార్త కథనం తర్వాత



# గేమ్‌చేంజర్‌గా డిజిటల్ నెర్వ్ సెంటర్




(మొదటి పేజి తరువాయి)
పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది. అలాగే అవసరమైన సందర్భాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య నిపుణులతో మాట్లాడించి చికిత్స అందించే సౌకర్యం కూడా ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు ఆస్పత్రులను కూడా ఈ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర ఫాలో-అప్‌ల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి. ప్రస్తుతం మొదటి దశలో కుప్పంలో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా అంతటికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.

# ఫ్యూచర్ సిటీ దేశానికి ఫ్యూచర్

(మొదటి పేజీ తరువాయి)
నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడు తూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిం దని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తు లను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

● చికిత్స కోసం యశోదాలో చేరిక

**హైదరాబాద్‌జులై 3 రిపబ్లిక్ న్యూస్:-** బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్ కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

**కష్టకాలంలో అండగా నిలిచినందుకు అధినేతకు కృతజ్ఞతలు**

**వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగన్**

**దాదాపు 140 రోజుల పాటు జైల్లో ఉన్న వంశీ**



గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ ఈ రోజు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. సుమారు 140 రోజుల పాటు జైలు జీవితం గడిపి బుధవారం విడుదలైన ఆయన, మరుసటి రోజే జగన్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన సతీమణి పంకజశ్రీతో కలిసి జగన్ నివాసానికి వెళ్లిన వంశీ, కష్టకాలంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచినందుకు అధినేతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్.. వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. జైలులో ఉన్న సమయంలో వంశీ అనారోగ్యానికి గురైనట్లు సమాచారం. కాగా, కూటమి ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే వంశీపై మొత్తం 11 కేసులు నమోదు చేసి వేధించారని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ కేసుల కారణంగానే ఆయన సుమారు నాలుగున్నర నెలల పాటు విజయవాడ జైలులో ఉండాల్సి వచ్చిందని వారు దుయ్యబడుతున్నారు. వంశీకి న్యాయస్థానంలో బెయిల్ లభించినా, దానిని రద్దు చేయాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించడంతో ఆయన బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)
ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించి నట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

# దశాబ్దాలుగా రాయచోటిలో మకాం..

## రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన పోలీసులు

(మొదటి పేజి తరువాయి)
కొద్ది రోజుల క్రితం తమిళనాడు పోలీసులు ఒక నాన్-బెయిలబుల్ వారెంట్‌పై అబూబకర్ సిద్ధిఖీ (అలియాస్ అమానుల్లా), మహమ్మద్ అలీ (అలియాస్ మన్సూర్) అనే ఇద్దరినీ రాయచోటిలో అరెస్ట్ చేసి చెన్నైకి తరలించారు. వీరి అరెస్ట్ అనంతరం ఏపీ పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఇళ్లలో సోదాలు చేయగా బాంబుల తయారీకి ఉపయోగించే వైర్లు, స్విచ్‌లు, కంటైనర్లు, ఇతర రసాయనాలు బయటపడ్డాయి. వీటితో పాటు ప్రధాన నగరాల మ్యాప్‌లు, రైల్వే ట్రాక్ రూట్లకు సంబంధించిన పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు





మీడియాకు వెల్లడించారు. లభించిన సామాగ్రితో దాదాపు 30-40 చిన్న బాంబులు లేదా 10 భారీ బాంబులు తయారు చేయవచ్చని నిపుణులు ప్రాథమికంగా అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. నిందితులిద్దరూ 1999 కోయంబత్తూరు, 2013 బెంగళూరు మల్లేశ్వరం బాంబు పేలుళ్ల కేసుల్లో ప్రధాన సూత్రధారులుగా ఉన్నట్లు గుర్తించారు. సుమారు 20-30 ఏళ్లుగా వీరు రాయచోటిలో మారుపేర్లతో స్థిరపడి, స్థానికులకు ఎలాంటి అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డారు. పోలీసుల సోదాలను అడ్డుకున్నందుకు నిందితుల భార్యలను కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం చెన్నై జైలులో ఉన్న ప్రధాన నిందితులిద్దరినీ పీటీ వారెంట్‌పై త్వరలో రాయచోటికి తీసుకొచ్చి విచారించనున్నట్లు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. ఈ విచారణ ద్వారా వీరికి స్థానికంగా ఎవరెవరు సహకరించారు, ఆర్థిక మూలాలు ఏమిటి, వీరి భవిష్యత్ ప్రణాళికలు ఏంటి అనే పూర్తి వివరాలు రాబడతామని పోలీసులు పేర్కొన్నారు.

# "నేను తప్పు చేయలేదు".. సిట్ కస్టడీకి వెళ్తూ జైలు వద్ద చెవిరెడ్డి కేకలు

**జులై 3 రిపబ్లిక్ న్యూస్:-**
లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మూడో రోజు విచారణ నిమిత్తం సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. అయితే, జైలు నుంచి ఆయన్ను విచారణకు తరలిస్తున్న సమయంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. "నేను ఏ తప్పు చేయలేదు, నాపై తప్పుడు కేసులు పెట్టారు" అంటూ చెవిరెడ్డి గట్టిగా కేకలు వేయడం అక్కడ కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళితే, లిక్కర్ కేసుకు సంబంధించి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు వెంకటేష్ నాయుడిని కూడా సిట్ అధికారులు



గురువారం కస్టడీకి తీసుకుని ప్రశ్నించనున్నారు. ఈ క్రమంలో వారిని జైలు నుంచి బయటకు తీసుకువస్తుండగా, చెవిరెడ్డి ఒక్కసారిగా తాను నిర్దోషినంటూ నినాదాలు చేశారు. తనను ఈ కేసులో అన్యాయంగా ఇరికించారని ఆయన ఆరోపించారు. ఇదిలా ఉండగా, గడిచిన రెండు రోజుల విచారణలో చెవిరెడ్డి నుంచి సిట్ అధికారులకు ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని తెలుస్తోంది. అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మూడో రోజు విచారణ కీలకంగా మారింది. కేసులో కీలక సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# ఉత్సాహంగా జనంలోకి..

## 'తొలి అడుగు'తో ముందుకెళుతున్న కూటమి

**రాష్ట్రవ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం**

**ఇంటింటికీ వెళుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు**

**ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యల స్వీకరణ**

**'తల్లికి వందనం' వంటి పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన**

**ఏడాది పాలన విజయాలను ప్రజలకు చేరవేసే బృహత్తర ప్రయత్నం**



**జులై 3 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలుగుదేశం పార్టీ 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిన్న ప్రారంభమైన ఈ కార్యక్రమం, రెండో రోజైన గురువారం కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రజలతో మమేకమవుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా, గత ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యంగా, పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థుల తల్లులకు అండగా నిలిచే 'తల్లికి వందనం' పథకం కింద ఏటా రూ.15,000 ఆర్థిక సాయం, లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ల పంపిణీ, అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తున్నారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రభుత్వ విజయాలను వివరిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, నేతలు కేవలం పథకాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరిస్తున్నారు. పలుచోట్ల వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. ఉదాహరణకు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తాడేపల్లిలో స్వయంగా పర్యటించి, స్థానికుల నుంచి మౌలిక వసతులపై వచ్చిన వినతులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలనను ప్రజలకు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులని, వారికి పాలనలో భాగస్వామ్యం కల్పించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వారు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించడంతో పాటు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని ఎన్డీయే కూటమి భావిస్తోంది.

## మిలిటరి కాలనీ నందు గల ఇన్ఫాన్ జీసస్ అభయగిరి చిల్డ్రన్స్ హోమ్ ను తనిఖీ చేసిన న్యాయమూర్తి



**కర్నూలు ప్రతినిధి జులై 03 (రిపబ్లిక్ న్యూస్) :** జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం నాడు కర్నూలు మిలటరీ కాలనీ నందుగల ఇన్ఫాన్ జీసస్ చిల్డ్రన్ హోమ్ ను తనిఖీ చేయడం జరిగింది. ఆశ్రమంలోనీ నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని రికార్డులను అలాగే పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే అందుతున్న ఆహార, వైద్య సదుపాయల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు వస్తే 15100టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.

## అమరావతిలో వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డితో భేటీ అయిన నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి



**పాములపాడు జులై 3 రిపబ్లిక్ న్యూస్:-** అమరావతిలోని, తాడేపల్లిలో ఉన్న ఆయన నివాసంలో వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డిని నంద్యాల జిల్లా, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిసి, తిరుమల దేవాలయం ప్రసాదం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి నీ కలసి రాజకీయ పరిణామాలపై, ఇతర అంశాలపై నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

### గత 5 నెలలలో ఒపెన్ డ్రింకింగ్ పై 8,140 కేసులు నమోదు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 3)**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఎవరైనా అసౌకర్యం కల్గిస్తే చర్యలుంటాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గురువారం తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, రోడ్లు, నడకదారులు, పార్కులు, వ్యాపార దుకాణ సముదాయాలు, శివారు ప్రాంతాలు మరియు వల్నరబుల్ ఏరియాలలో ప్రజాజీవనానికి ఆటంకం కలిగించే వారి పై పబ్లిక్ న్యూసెన్స్ కింద పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా వ్యాప్తంగా గత 5 నెలలలో( ఫిబ్రవరి %-% 1,976 మార్చి %-%1,041 ఏప్రిల్ %-% 1,926 మే %-% 1,435 జూన్ -1,762 ) బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారి పై మొత్తం 8,140 కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ శ్రీవిక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

## త్రాగునీరు సిసి రోడ్లు పరిష్కరించండి



**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 3)**

గురువారం లొద్దిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి డిపిఓ ఉదయం 8:30 కి విసిట్ కి రావడం జరిగింది ఎస్సీ కాలనీ ప్రజలు త్రాగడానికి నీళ్ల లేవు అని డిపిఓ కు విన్నపించారు ఇంటి ఇంటి కుళాయిలు వేస్తామని 33 నుండి 35 లక్షలు బిల్లు వచ్చిందని చెప్పి కాలనీ మొత్తం గుంతలు చేసి కొందరి ఇళ్లకు మాత్రమే కుళాయిలు వేశారు నీళ్ల మాత్రం కుళాయిలకు నీళ్ల రావడం లేదు లక్షల బిల్లులు చేసుకుని ఎస్సీ కాలనీ ప్రజలను పంచాయతీ సెక్రెటరీ మండల ప్రభుత్వ అధికారులు ఎస్సీ కాలనీ ప్రజలను మోసం చేయడం జరిగిందని ఎస్సీ కాలనీ ప్రజలు డిపిఓ కు చెప్పడం జరిగింది ఇప్పటికైనా మాకు త్రాగడానికి నీళ్ల ఇప్పించాలని అలాగే గ్రామంలో రోడ్లు బాగు చేయాలని డిపిఓ ను ఎస్సీ కాలనీవాసులు కోరడం జరిగింది

## వ్యక్తి సమాచారం తెలపండి



ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 3)

ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ తెలిపిన వివరాలు ఈ ఫోటోలోని వ్యక్తి పేరు ఈడిగ వెంకట రాముడు వయసు 55 సంవత్సరాలు ఎన్ కొంతలపాడు గ్రామం ఓర్వకల్లు మండలం కర్నూలు జిల్లా ఈ వ్యక్తి తప్పిపోయిన, తేదీ 29,06,2025 నాడు మానసిక స్థితి సరిగా లేక, ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు ఎవరికైనా ఈ వ్యక్తి యొక్క సమాచారం తెలిసిన ఎడల ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ కి, 9121101067, నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి

# భానుముక్కల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు

## ఇంటింటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య.

**పాములపాడు జులై 3 రిపబ్లిక్ న్యూస్:-**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామంలో నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త.జయసూర్య పాల్గొని, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి, లబ్ధిదారులకు పథకాలు అందాయా లేదా అనేది ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాంద్ర.సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం. ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, పాములపాడు ఎస్ఐ- కే.సురేష్ బాబు, తహసిల్దార్













జి.సుభద్రమ్మ, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్- జి. వెంకటేశ్వరమ్మ, అంగన్వాడి వర్కర్లు బి.స్వాతి, మునెమ్మ, ఐకెపి- ఎపిఎం ఉమా మహేశ్వరి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో అలివేలు మంగమ్మ, కన్వీనర్ రవీంద్ర రెడ్డి, మండల నాయకులు వాడాల జనార్దన్ రెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వర రావు, నాయకులు మద్దూరు తిమ్మారెడ్డి, వేంపెంట నాయకులు కంభం.మోహన్ గౌడ్, లక్ష్మీకాంత రెడ్డి,ఆదిరెడ్డి,యూనిట్ ఇంచార్జ్ రాము, విద్యుత్తు లైన్మెన్ నాగిరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ లు రసూల్, ఎ.ఖాజా, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ.రవీంద్ర, మండల ముఖ్య నాయకులు, యూనిట్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమీలియోలో అరుదైన శస్త్ర చికిత్స

## మీ సింట్రిక్ లింఫాటిక్ సిస్ట్ వ్యాధితో ఐదు నెలలుగా బాధపడుతున్న చిన్నారికి శస్త్ర చికిత్స

## రిసిక్షన్ అండ్ అనాస్టమోసిస్ ఆపరేషన్ తో చిన్నారికి నొప్పి ఉపశమనం

**కర్నూలు ప్రతినిధి జూలై 3 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నగరంలోని అమీలియో హాస్పిటల్ లో చేసిన రిసిక్షన్ అండ్ అనాస్టమోసిస్ ఆపరేషన్ విజయవంతమైనట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ చాపే వెల్లడించారు. గురువారం హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడియాట్రిక్ సర్జన్ డా.కృష్ణ నాయక్, జనరల్ సర్జన్ డా. రామచంద్రయ్యతో కలిసి శస్త్ర చికిత్స వివరాలను ఆయన వెల్లడించారు. మందకల్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన 12 సంవత్సరాల బిందు అనే బాలిక కడుపు నొప్పితో బాధపడుతూ వైద్య చికిత్స కోసం కర్నూలు నగరంలోనీ పలు హాస్పిటల్స్ సందర్శించినా ఫలితం లేకపోయిందన్నారు. క్రిటికల్ కేసు కావడంతో ఏ హాస్పిటల్ వారు ముందుకు రాలేదన్నారు. చిన్నారి తండ్రి వెంకటేష్ నెల రోజుల క్రితం అమీలియో హాస్పిటల్ ను ఆశ్రయించారన్నారు.మీ సింట్రిక్ లింఫాటిక్ సిస్ట్ అనే వ్యాధితో చిన్నారి భాధపడుతుందని గుర్తించిన ఆసుపత్రి





వైద్యులు వ్యాధి తీవ్రత, చికిత్స విధానం అందులో ఉండే ప్రమాదాన్ని క్షుణంగా వివరించి పీడియాట్రిక్ సర్జన్ డా. కృష్ణ నాయక్, డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్స విజయవంతమై బాలిక ఆరోగ్యంగా ఇంటికి వెళ్లిందన్నారు. అధునాతన పరికరాలు, నిపుణులైన వైద్య బృందం మా హాస్పిటల్ లో ఉనందున ఇటువంటి ప్రమాదకర కేసును ఛాలెంజ్ గా తీసుకొని విజయం సాధించగలి గామన్నారు. అంతే కాకుండా మా హాస్పిటల్ లో అన్ని రకాల రోగాలకు మెరుగైన వైద్యం వేగంగా చికిత్స అందించడానికి మా వైద్య బృందం 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెసెంటెరిక్ లెంఫాడెనిటిస్లాంటి వ్యాధి రెండు లక్షల మందిలో ఒకరికి మాత్రమే వస్తుందని అది పుట్టుకతోనే వస్తుందని పీడియాట్రిక్ సర్జన్ కృష్ణ నాయక్ పేర్కొన్నారు. బంధువులు ఆపరేషన్ కి సిద్ధమని చెప్పడంతో మే 30వ తేదీన 3 గంటలు శ్రమించి ఆపరేషన్ విజవంతంగా చేశామన్నారు. శస్త్ర చికిత్స లో పాల్గొన్న పీడియాట్రిక్ సర్జన్ డా. కృష్ణ నాయక్, జనరల్ సర్జన్ డా.రామచంద్రయ్య, అనస్థీషియాలజిస్టా.విజేత, ఆపరేషన్ కు సహకరించిన బృందానికి హాస్పిటల్స్ అధినేత కృతజ్ఞతలు తెలిపారు.

# కార్పొరేట్ విద్యా సంస్థల పై కనికరమా ...?

**విద్య 'ముసుగులో జరిగే వ్యాపారాన్ని' అధికారులు ప్రోత్సహిస్తారా ...?**

**విద్యా హక్కు చట్టాన్ని నీరు కారుస్తున్నా విధి నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ సున్నా ...?**

**ఉచిత విద్యకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలి...?**

**జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు కి వినతి పత్రం అందజేత**

**ఏ.ఐ.ఎస్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృధ్వి**



**అనంతపురం,ఎడ్యుకేషన్, జులై 03, ( రిపబ్లిక్ న్యూస్ ) :**

విద్యా హక్కు చట్టాన్ని నీరు కారుస్తూ ఉచిత విద్య సీట్లకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి అన్నారు. అనంతరం విద్యాశాఖ కార్యాలయంలో గురువారం

అఖిల భారత విద్యార్థి బ్లాక్ నాయకులతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి మాట్లాడుతూ ...

**ఉచిత సీటుకు,జిల్లాలో కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఐదు వేలు చెల్లించాలని హుకుం జారీ**

విద్య హక్కు చట్టం ప్రకారం ఉచిత సీట్లు పొందిన విద్యార్థులను,విద్యార్థి తల్లిదండ్రులను, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుస్తకాలు యూనిఫామ్ ల పేరిట వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ముద్రించిన పాఠ్యపుస్తకాలు విక్రయించకూడదని, నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి ఆ పాఠశాలల పేరుతో ముద్రించిన పుస్తకాలను విక్రయిస్తూ, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఉచిత సీటు వచ్చిన, మరోవైపు పుస్తకాలు యూనిఫామ్ విద్యార్థులకు అవసరమైన ఇతర సామాగ్రిని తమ వద్దనే కొనుగోలు చేయాలని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఉచిత సీటు వచ్చిన ఐదు వేల రూపాయలు చెల్లించాలని కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు, విద్యార్థి తల్లిదండ్రుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు . ఉచిత సీటు పొందిన వారికి ప్రభుత్వం ఫీజు ఇవ్వడం లేదని అందుకే తాము పుస్తకాలకు, యూనిఫామ్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నామని పాఠశాల యాజమాన్యం చెప్పడంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులకు కనికరమెందుకని , అందులో మతలబేమని ఆవేదన వ్యక్తం చేశారు.

**విద్యా హక్కు చట్టాన్ని నీరు కారుస్తున్న కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి**

కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా హక్కు చట్టాన్ని నీరు కారుస్తున్నా ... విధి నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ సున్నా ... అని తెలియజేశారు. విద్య హక్కు చట్టాన్ని నీరుకాస్తూ పాఠశాలల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ ఉచిత విద్య సీట్లకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా విద్య ముసుగులో జరిగే వ్యాపారాన్ని అధికారులు ఎందుకు అరికట్టలేరని మండిపడ్డారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు విజయ్, అశోక్, హర్షవర్ధన్, కొండారెడ్డి, అరుణ్ కుమార్, కుల్లాయిస్వామి తదితరులు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు.

# చిత్తూర్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి రాందాస్ అత్తావ్వలేని కలిసిన

## చిత్తూరు జిల్లా ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి

**చిత్తూరు టౌన్ 3 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**

ఈ రోజు గౌరవనీయులైన కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మాత్యులు రాందాస్ అత్తావ్వలే గారి చిత్తూర్ పర్యటనలో అతన్ని ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి, చిత్తూరు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి %రూ%. కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి తమ ఎస్. టి ప్రజల సమస్యలని వివరీస్తూ వినతి పత్రము సమర్పించిన్నారు, చిత్తూరు జిల్లా కేంద్రంలో తమకు గిరిజన భవనము లేకపోవడంతో గిరిజనులు ఏదేని సమావేశములు జరుపుకోవాలన్నా , వివాహములు జరుపుకొనుటకు గాను పట్టణంలో ఖర్చుతో కూడినదిగా ఉన్ననందున ఆర్థికంగా వెనబడిన తమ వర్గాల వారికి చిత్తూర్ పట్టణంలో కార్యక్రమాలు జరుపుటకు ఇబ్బంది కరంగా ఉన్నదంటూ మంత్రిగారు దయవుంచి ఎస్. టి. లకి ప్రభుత్వం ద్వారా స్థలము కేటాయించి ప్రభుత్వం ద్వారానే గిరిజన భవనమును ఏర్పాటు చేయించాలి అంటూ జిల్లా కేంద్రంలో తమ గిరిజన ఉద్యమ నాయకులు ఏకలవ్య గారి విగ్రహముకు కూడా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసి మంత్రిగారు గిరిజనులకు న్యాయం చేయాలని విన్నవించుకున్నట్టు రిపబ్లిక్ మీడియా తో మాట్లాడుతు %రూ%.కుమార్ అల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి,(%AIYHPS%) చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు.



# విద్య హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాల్సిందే

## జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు






**అనంతపురం, ఎడ్యుకేషన్, జూలై 03, ( రిపబ్లిక్ న్యూస్ ):** జిల్లాలో విద్యా హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాల్సిందేనని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యాలయంలో గురువారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ...విద్య హక్కు చట్టం జిల్లాలో 121సి కింద ప్రభుత్వ పాఠశాలల పిల్లలు ఎవరైతే వాళ్ళు, స్కూళ్లను ఎంపిక చేసుకున్నారో, వాటికి అనుగుణంగా డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆ స్కూల్లను ఎంపిక చేసి పంపడం జరిగిందన్నారు. వాటి ప్రకారం డి.ఆర్ ఇన్ స్ట్రక్షన్స్ మేనేజ్మెంట్ కి ఇచ్చామని తెలిపారు. ఒక్క అడ్మిషన్ కూడా ఎవరివి లేటు చేయకుండా నిర్వహించాలన్నారు. కచ్చితంగా వారందరినీ పాఠశాలలలో, ఎక్కడ అయితే సీట్లు మంజూరయ్యాయో ఆ పాఠశాలలలో చేర్పించాలన్నారు. జిల్లాలో గత సంవత్సరంలో నుంచి 1149 స్కూల్లు ఇప్పటి వరకు అలార్ట్ అయ్యాయని, ఆ 1149 స్కూల్లకు ఇన్ స్ట్రక్షన్స్ ఇచ్చామన్నారు. ఇష్ట ప్రకారం వాళ్లను అడ్మిట్ చేసుకున్నారు. రెండో విడత కింద 164 స్కూళ్లు బుధవారం ఇవ్వడం జరిగిందన్నారు. 164 స్కూళ్లకు కూడా తక్షణమే అడ్మిట్ చేసుకోమని చెప్పి రాత్రి డేటా ఎంట్రీ కూడా జరిగిపోయింది. కాబట్టి ఏ మేనేజ్ మెంట్ కానీ 121సి కింద ఆర్.టి ఆక్ట్ కింద ఎవరైతే పిల్లలకు అడ్మిషన్ దొరికిందో కచ్చితంగా అడ్మిట్ చేసుకోవాలి. వాళ్ల అడ్మిషన్ ను లేటు చేయకూడదని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తొలి అడుగుకు నాంది

## - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





**అనంతపురం, కల్చరల్ జులై 03, ( రిపబ్లిక్ న్యూస్ ) :** భారత రాజ్యాంగం ఏ పాలన చెప్పిందో దాన్ని నూటికి నూరు శాతం ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా గురువారం ఉదయం నియోజకవర్గ మండలంలోని మోపిడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొని,ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరించారు. ప్రజలు సమస్యల వినతుల అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల పత్రికా విలేకరులతో మాట్లాడుతూగత ప్రభుత్వము 95 కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆపేసి ఉంటే మా ప్రభుత్వం రూ.13 వేల కోట్లు తో 70 పథకాలను పునర్దించడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నదాన్ని గాడిలో పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రశాంతత వాతావరనాన్ని నెలకొల్పడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రశాంతత, అభివృద్ధి భరోసానిస్తుంటే, జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో రాష్ట్రంలో ఆరాచకన్నీ,అశాంతతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఇలాంటి ఆలోచన దోరణాలను ఖండించాలన్నారు. అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మేము ఎన్నికల ముందు ఏమైతే హామీలు ఇచ్చామో వాటిని అమలు చేస్తున్నామని,ఇప్పటికే అన్న క్యాంటీన్లు,దీపం పథకం ప్రారంభించామని, మూడు వేలు ఉన్న పెన్షన్ ను నాలుగు వేలకు పెంచామని తెలిపారు.




గత ప్రభుత్వం ఐదు సంవరాల కాలంలో రూ.1000 పెంచితే,మా ప్రభుత్వం ఒకే సారి రూ.1000 పెంచిందని తెలిపారు. అమ్మ ఒడి పేరుతో 45 లక్షల మంది విద్యార్థులకు 5 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం చేస్తున్నామని దాంతోపాటు అభివృద్ధి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపార..సుపారిపాలతో తొలి అడుగు కార్యక్రమంలో మోపిడి గ్రామంలో పాల్గొనటానికి వచ్చిన మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# వైద్య సేవలు మెరుగు పరచాలి

**రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి -విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. - ఐఎఎస్వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష**





**అనంతపురం, హెల్త్ , జులై 03 ( రిపబ్లిక్ న్యూస్ ) :** వైద్య ఆరోగ్యశాఖలో సేవల్ని మరింత గా మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని , వైద్యులు, ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. ఐ ఎ ఎస్ తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ .వినోద్ కుమార్, వి .ఐ ఎ ఎస్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు వివిధ అనుబంధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పట్ల జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ప్రతి నెల మొదటి గురువారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రులలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రస్తుత సమయంలో సీజనల్ వ్యాధులు అయిన కీటక జనిత వ్యాధులపై ప్రజలను గ్రామస్థాయి నుండి అప్రమత్తం చేసే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదని సూచించారు. రానున్న రోజుల్లో తానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో కూడా అవసరమైన మేరకు సదుపాయాలు వసతులు తదితర అంశాలపై దృష్టిని సారించాలన్నారు. వైద్య వృత్తిని ఒక గొప్ప వృత్తిగా భావించి మానవతా దృక్పథంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ వైద్య చికిత్సలు అందించాలని నిర్లక్ష్యం అజాగ్రత్త లేదా నిర్లక్ష్య వైఖరి కారణంగా రోగులకు ఎలాంటి హాని కలిగించవద్దని కలెక్టర్ సూచించారు. ఇటీవల తాను క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసినప్పుడు అక్కడ ఉన్న వైద్యసేవలు, పరిసరాల వాతావరణం సరిగా లేదని పేర్కొంటూ ఒక దశలో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సి.హెచ్. సి , ఏరియా ఆసుపత్రులలో కూడా వైద్య సేవలను అన్ని విధాల పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు పర్యటిస్తూ క్రింది స్థాయి ఉద్యోగ, సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కొరకు ఇతర అభివృద్ధికి సంబంధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలన్నారు.అనంతరం వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, బడ్జెట్ మంజూరు, పెండింగ్ పనులకు కారణాలు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. రాయదుర్గం ,తాడిపత్రి ఏరియా హాస్పిటల్ ను అక్టోబర్ మాసంలోగా అలాగే కొన కొండ్ల ఆగస్టు మాసం ఆఖరిలోగా పూర్తి చేయాలని ఏపీ ఎం ఎస్ ఐ డి సి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రానున్న సమావేశానికి ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ .బి .దేవి, డిసిహెచ్ఎస్ ఇన్చార్జ్ డా.డేవిడ్ , ఏపీ ఎంఎస్ఐడిసి ఈ ఈ శ్రీనివాస నాయుడు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.షారోన్ సోనియా, వైస్ ప్రిన్సిపల్ డా.శంకర్ నాయక్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. ఆత్మారాం ప్రోగ్రాం ఆఫీసర్లు, డా.నారాయణ స్వామి, డా. శ్రీనివాసరెడ్డి, డా. విష్ణుమూర్తి, మలేరియా శాఖ అధికారి డా. ఓబులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

**ఆర్డీటీ లబ్ధిదారులతో కలిసి సమావేశ నిర్వహణ**

**ఆర్డీటీని పేదలకు దూరం చేస్తే జీర్ణించుకోలేం**

**ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి**




**అనంతపురం, కల్యాణ దుర్గం, జులై 03 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఆర్డీటీని కాపాడుకోవడానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి పిలుపునిచ్చారు.గురువారం కళ్యాణ్ దుర్గం పట్టణ సమీపంలోని అక్కమాంబ దేవాలయంలో వివిధ ప్రజా,కుల సంఘాల నాయకులు ఆర్డీటీ లబ్ధిదారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సాకే హరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ నిధులు రాకుండా అడ్డుకోవడం చాలా అన్యాయమన్నారు. పేద ప్రజలకు ఆర్డీటీ చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేని విధంగా ఉన్నాయన్నారు.పాదర్ విన్సెంట్ ఫెర్రర్ గొప్ప మానవత్వంతో జీవితకాలం సేవలు అందించారని అలాంటి ఆర్డీటీ పేదలకు దూరమవుతుందంటే జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఆర్డీటీని రక్షించుకుందామన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ వెంటనే చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే వివిధ రకాల రూపాలలో ఆర్డీటీ రక్షణ కోసం పోరాటాలు చేశామని త్వరలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు చేయడానికి కమిటీలు వేస్తున్నామన్నారు.అందులో భాగంగానే కళ్యాణ్ దుర్గం పరిధిలోని అన్ని మండలాల్లో అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నామన్నారు. సమావేశంలో వైబి ఓబయ్య.ఎక్స్ జెడ్పిటిసి కొల్లాపురప్ప. ఎమ్మార్పీఎస్ ఆక్కులప్ప.సర్పంచ్ మల్లి పల్లి నారాయణ.ఎమ్మెస్ హనుమంత రాయుడు.నిజవల్లి బాబు.లింగప్ప.చెలిమప్ప. సీబీటీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.యం.కిషోర్ గౌడ్





**బైరెడ్డిపల్లి మండల ప్రతినిధి జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** బైరెడ్డిపల్లి మండలం బేలు పల్లి పంచాయతీలోని పట్నపల్లి కళ్యాణ వెంకటరమణ స్వామి దేవస్థానం నందు పూజా కార్యక్రమం ముగించుకొని పట్న పల్లి గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ కేడర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని కార్యకర్తలకు,మండల నాయకులకు,బూత్ కన్వినర్లకు, పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి,పంచాయతీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మెప్మా రిసోర్స్ పర్సన్స్ కు ప్రభుత్వం వరం

**అబియన్స్ లో మూడేళ్ల కాలపరిమితి జీవో**

**పురపాలక శాఖ మంత్రి నారాయణను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మెప్మా ఆర్పీలు**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** పేదలు, నిరుపేదల ఆదాయాన్ని డబుల్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్త రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సీఆర్డీఏ ఆఫీసు వద్ద మంత్రి పొంగూరు నారాయణను గురువారం రాత్రి మెమో అబియెన్స్ చేయడంపై కలిసి తమ సంతోసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో గల మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) ఆదాయం ఎంతో మెరుగ్గా ఉందన్నారు. ఆర్పీల ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతే కాకుండా వారు వ్యాపార వేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం ఇసుక రీచ్ లను కూడా వారికి అందించింద న్నారు. సాంకేతిక ఇబ్బందులు వల్ల కొద్ది రోజులే అమలు చేయగలిగామన్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరా లుగా వీరిని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీలు ఎవరైనా మూడేళ్ల వరకే పనిచేయాలనే గత ప్రభుత్వం విధించిన అత్యంత ప్రమాదకర మైన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం అబియెన్స్ లో పెట్టిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం మూడేళ్ల కాల పరిమితి ఉత్తర్వులను అబియెన్స్ లో పెడుతూ పట్టణాభివృద్ధి శాఖ మెమో ను జారీ చేసిందన్నారు. ఇప్పటి వరకూ పని భద్రత లేదన్న భయంతో గడిపిన ఆర్పీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఆనందో త్సాహాలకు గురయ్యారన్నారు. ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పట్టణాల్లో ఉన్న పొదుపు సంఘాల్లో మహిళల ఆర్థికాభివృద్ధిలో మెరుగైన పనితీరు, ఫలితాలు చూపిస్తా రని ఆశా భావం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడు తూ గత ప్రభుత్వం ఆర్పీలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసింద న్నారు. ఆర్పీల తరపున ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారాయణకు ధన్య వాదాలు తెలియజేస్తున్నామ న్నారు. గత ప్రభుత్వం ఆర్పీలు మూడు సంవత్సరాల వరకే చేయాలన్న నిబంధన పెట్టి ఇబ్బందులు పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆ ఉత్తర్వులను అబియన్స్ చేసి వారి జీవితాలకు భరోసా కల్పించిందన్నారు.కార్యక్రమంలో మెప్మా ఎమ్ డి తేజ్ భరత్, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సంపత్, ఆర్పీ అసోషి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరలు ఉన్నారు.

# కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి బాట

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** వైసిపి ఐదేళ్ల పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం కూటమి పాలనతో తిరిగి ప్రగతి బాట పట్టిందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో కాకాని నగర్ లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని వార్డులోని విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ఏడాదికాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా నెలరోజుల పాటు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు కోటమే ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని అన్నారు. ఏడాది కాలములో కూటమీ ప్రభుత్వం పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకాలను అమలు చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకాని నగర్లో గుట్టమీద పర్యటించగా అక్కడ నివసిస్తున్న షేక్ వహీదా బేగం అనే వారి నివాసానికి వెళ్లగా వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ వారి ఇంట్లో ఉన్నటువంటి ఇద్దరు పిల్లలకి కూడా తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని, రెండు గ్యాస్ సిలిండర్లకు కూడా డబ్బులు రావడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం చాలా మంచి ప్రభుత్వం అని వహీదా బేగం అన్నారు. అదేవిధంగా గుట్టమీద గత కొన్ని సంవత్సరాల నుండి మంచినీటి సమస్య ఉన్నదని అడగగా ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను వెంటనే పిలిపించి అంచనాలు తయారు చేసి పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గుట్టకు నలుమూలలో ఉన్నటువంటి నాలుగు ఐరన్ ఫోర్స్ వల్ల ఇబ్బందిగా ఉంది అని అడగగా వెంటనే ఎలక్ట్రికల్ %ూణ,ాజు% గార్లను పిలిపించి వాటి స్థానంలో సిమెంట్ పోల్స్ వేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ సామినేని మనోహర్, నాయకులు బొల్లెపల్లి భోజరాజు, గునుగు భాస్కరరావు, చలసాని సత్యనారాయణ మాస్టారు, కారం శ్రీను, షేక్ మోసిన్, కళ్యాణం సూర్యప్రకాశ్, కంచరకుంట్ల సత్యనారాయణ రెడ్డి, చలసాని నాని, కటికల శ్యామలక్, లాలీ మాస్టర్, వల్లపుదాసు తిరుపతిరావు, అన్నెపాక నాగయ్య, షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# APJAC చైర్మన్ గా ఏపీఎన్జీజివో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ ఏకగ్రీవ ఎన్నిక

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి, APJAC రాష్ట్ర చైర్మన్ గా ఏపీఎన్జీజివో రాష్ట్ర అధ్యక్షుడు విద్యా సాగర్ ను ఎన్నిక చేశారు. విజయవాడలో జరిగిన సమావేశంలో అన్ని డిపార్ట్మెంటల్ సంబంధించిన ప్రధాన ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు, APSRTC, పెన్షనర్, గ్రామ వార్డు సచివాలయం, సిపిఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొని విద్యా సాగర్ ను ఎన్నిక చేశారు. NGGO సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ డిప్యూటీ సెక్రెటరీ జనరల్ గా ఎన్నికయ్యారు. గత 30 సంవత్సరాలుగా NGO సంఘంలో సీనియర్ నాయకుడి గా ఉంటూ, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ నేతగా అనేక ఉద్యమాలను ముందు వుండి నడిపించిన వ్యక్తిగా, ఉద్యోగ సామాజిక అంశాలను పూర్తి అవగాహన కలిగిన నాయకుడి గా ఉన్న విద్యాసాగర్ ఉద్యోగు లు ఉపాధ్యాయులు కష్టాలకు సంబంధించిన అంశాల పరిష్కారంలో ముందుంటారని, ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడుగా జేఏసీ చైర్మన్గా ఆయన ఉండటం వలన చాలా మంచి జరుగుతుందన్న ఆశాభావంతో రాష్ట్రంలోని ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మొండితోక జగన్మోహనరావు.

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్):** కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కురగంటి తిరుపతిరావు కుమార్తె వివాహ కార్యక్రమానికి నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన.





**కాకినాడ జిల్లా ప్రతినిధి జులై 3,( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో హెలిప్యాడ్ ను ,జేఎన్టీయూకేలో అతిథి గృహము మరియు సభా ప్రాంగణమును పరిశీలించి, అధికారులకు పలు భద్రతాపరమైన సూచనలను చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు, అతిథులు ఎలాంటి అసౌకర్యం ఎదుర్కోకుండా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు వైస్ ఛాన్సలర్ ప్రసాద్, రిజిస్ట్రార్,ప్రిన్సిపాల్ మోహనరావు, అదనపు ఎస్పి ఏఆర్ ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ డిఎస్పీ పాటిల్ మనీష్ దేవరాజ్, పెద్దాపురం డిఎస్పీ శ్రీ హరి రాజు మరియు కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# కంచికచర్ల లోని మోడల్ కాలనీ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

## రెండో రోజు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా కుటుంబ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది. ఈ నెలలోనే రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6000 రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 జతచేసి 20 వేల రూపాయలు ఇవ్వనుంది. రెండు మూడు నెలలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజల సంతృప్తి ముఖ్యంగా ముందుకు సాగుతున్న ఈ సంక్షేమ పథకాల వల్ల ప్రజలందరూ ఆనందంతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ నియోజక వర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్య బోస్, టిడిపి కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, కంచికచర్ల టౌన్ పార్టీ అధ్యక్షుడు వేమా వెంకట్రావు, పెండ్యాల సర్పంచ్ షబ్బీర్, పెరికలపాడు సర్పంచ్ మనీ సాత్విక, సీనియర్ నాయకులు గుత్తా రత్నం, నన్నపనేని లక్ష్మీనారాయణ, నన్నపనేని నరసింహారావు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నాయుని సతీష్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, జిల్లా ఐ. టి. డి. పి అధ్యక్షుడు చిరుమామిళ్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# ఈ నెల 5న జరిగే మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేద్దాం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** కోర్టు, పోలీసుల సమన్వయం తో ఇ నెల 5వ తేదీన నిర్వహిం చే మెగా లోక్అదాలత్ ను విజయవంతం చేద్దామని నందిగామ 16 వ అదనపు జిల్లా సెషన్ జడ్జి పి శ్రీనివాసరావు అన్నారు. జులై 3-25 గురువారం పోలీసులతో మెగా లోక్ అదాలత్ పై సమీక్ష జరిపారు. జులై 3 కోర్టు, పోలీసుల సమన్వయంతో ఇ నెల 5వ తేదీన నిర్వహించే మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేద్దామని నందిగామ 16 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయాధికారి న్యాయమూర్తి పి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పోలీసుల తో మెగా లోక్ అదాలత్ పై సమీక్ష జరిపారు. ఈ సందర్భం గా న్యాయాధికారి స్టేషనలవారీ గా ఉన్న పెండింగ్ కేసులపై ఆరాతీశారు. వీటిలో రాజీకి వచ్చే కేసులన్నీ లోక్ అదాలత లో పరిష్కరించాలన్నారు. దీర్ఘకాలంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా చితికిపోయిన ఇరువర్గాల కక్షిదారులను పిలిపించి వారితో మాట్లాడి పరిష్కారానికి మార్గం చూపాలన్నారు. చిన్నపాటి తగాదాలు, ఆర్థిక లావాదేవీలు, భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, భూతగాదాల కేసులను పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. 16 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి, పి శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది టీ వీ ఎస్ శర్మ నందిగామ పట్టణ సి ఐ వై వి వి ఎల్ నాయుడు పట్టణ రూరల్ సిఐ డి చవాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# చెత్త శుద్ధితో సంపద సృష్టికి చిత్త శుద్ధితో పనిచేయండి.

**- ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టండి**

**- రూ. 10కే కిలో వర్మీ కంపోస్టును రైతులకు అందజేయండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** దేశానికి పట్టుగొమ్మలైన పల్లెలను పరిశుభ్రతకు నెలవులుగా మార్చేందుకు, చెత్తను సర్క్యులర్ ఎకానమీకి చోదకశక్తిగా మార్చి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యంతో ఏర్పాటుచేసిన చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల (ఎస్‌డబ్ల్యూపీసీ)ను చిత్తశుద్ధితో నిర్వహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం కార్యకలాపాల ను పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చెత్త సమస్యను సరైన విధంగా పరిష్కరించడంతో పాటు ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణతో సంపదను సృష్టించేందుకు ఎస్‌డబ్ల్యూపీసీలు ఉపయోగ పడుతున్నాయన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సాకారానికి కీలకమార్గమైన తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరించడం. సేంద్రియ వ్యర్థాల నుంచి వర్మీ కంపోస్టును తయారుచేయడం ద్వారా సంపద సృష్టి జరుగుతోంద న్నారు. వ్యర్థాలను సరైన విధంగా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయడంతో పాటు వర్మీ కంపోస్టును ఉపయోగించడం ద్వారా ఆరోగ్యకర వ్యవసాయ ఉత్పత్తులు సాధించవచ్చనే విషయంపై అవగాహన పెంపొందించాలన్నారు. జిల్లాలోని 286 గ్రామ పంచాయతీల్లో 264 షెడ్లు క్రియాశీలంగా పనిచేస్తున్నాయ ని. కిలో రూ.10కు వర్మీ కంపోస్టు ను రైతులకు అందజేయాలని ఆదేశించారు. బహుముఖ ప్రయోజనాలున్న టెర్రస్ కిచెన్ గార్డెన్‌లను చేపట్టేలా, వాటికి వర్మీ కంపోస్టును ఉపయోగించు కునేలా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలతో అనుసంధానించే రహదారులు సరైన విధంగా ఉండేలా చూడాలన్నారు. వికసిత్ భారత్, సుసంపన్న, ఆరోగ్య, స్వర్ణాంధ్ర సాకారానికి స్వచ్ఛతా మార్గం కీలకమని.. ఈ నేపథ్యంలో ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల నిర్వహణలో జిల్లాను నెం.1గా నిలిపేందుకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో ఏసుబాబు తదితరులు ఉన్నారు.

# జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చేయడం మన ప్రధాన లక్ష్యం

## జగ్గయ్యపేటశాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్ర మంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో మున్సిపల్ ఆఫీసు నందు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధ్యక్షతన నియోజకవర్గ అభివృద్ధి కోసం సెక్టార్ వారీగా స్థూల ఆదాయాన్ని పెంచే విధానాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మండల స్థాయి, నియోజకవర్గస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూజగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చేయడం మన ప్రధాన లక్ష్యం. అగ్రికల్చర్, హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీ, ఫిషరీస్ వంటి వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలి. పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి విభాగాలు గ్రామీణ పట్టణ ప్రాంతాల మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెట్టాలి. రెవెన్యూ, ఉపాధి హామీ,



వెలుగు, హౌసింగ్ శాఖల అధికారులు సామాజిక-ఆర్థిక సమీకరణం కలిగించే విధంగా పథకాలను అమలు చేయాలి. విద్య, వైద్య, ఆరోగ్య విభాగాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలి. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి నిరంతర విద్యుత్ సరఫరా నిర్ధారించాలి.స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాల ను సాధించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు. అన్ని అధికారులు సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలు సూచించేలా పథకరూపకల్పన చేయాలని ఆయన సూచించారు."ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, ఎంపీడీవో నితిన్, ఎమ్మార్వో మనోహర్, ఎకాడమీషియన్ కుసుమ కుమారి, పెనుగంచిప్రోలు ఎండిఓ శ్రీను స్వర్ణాంధ్ర విజన్ 2047 టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మొహరం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్ ఎల్ ఏ రాజగోపాల్

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** మొహరం సందర్భంగా ఏడవ షరబత్ రోజున జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలో పీర్ల సావిడి వద్దకు వెళ్లి కొబ్బరికాయ కొట్టి పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. మొహరం ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సింగసముద్రం లో అట్టహాసంగా శ్రీగంగమాంబ,సింగమంబ అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు విజయవంతం





**కుప్పం, 3 జులై(రిపబ్లిక్) న్యూస్**రామకుప్పం మండలం, సింగసముద్రం గ్రామపంచాయతీ లో అట్టహాసంగా శ్రీ గంగమాంబ, సింగమాంబ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు గ్రామంలో ప్రాచీన సాంప్రదాయ పద్ధతిలో సింగసముద్రం గ్రామ పెద్దలు మరియు గ్రాస్తులు, గ్రామ యూత్ అందరూ ఏకమై జరిపించిన ఉత్సవాముల వగైరాలు పగలు అన్నదానము, రాత్రులానందు పుష్ప పల్లకి, భానవేడుకలు,నయ్యండి, వీధి నాటకములు, ఆర్కెస్ట్రా, హరికథ తదితర కార్యక్రమలు జరిగినయి ఈ కార్యక్రమంలో సింగసముద్రం గ్రామ ప్రజాలుతో పాటు చుట్టూ పక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# బుద్ధుని తలనరికినోళ్ల తలలు నరకగలం...

**-పోలీసులు నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి...**

**-బాస్ చేపట్టిన నిరసనలో నేతల హెచ్చరిక...**

**-ఆందోళనకు మద్దతు పలికిన ఉభయ కమ్యూనిస్టులు....**




**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 03**
మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లి బుద్ధునికొండపై కొలువై ఉన్న గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసి,తల నరికి కాళ్ల దగ్గర పెట్టిన ఉన్మాదులను పట్టుకొని, వారి తలలను తెగనరికే శక్తి తమకు కూడా ఉందని, అయితే తాము అహింసను కోరుకునే వారము గనుక, చట్టభద్ధమైన పరిష్కారం కొరకు పోలీసులపై ఆధార పడ్డామని, పోలీసులు నిర్లక్ష్యం చేస్తే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని,భారతీయ అంబేద్కర్ సేన (బాస్) అధినేత ఉపాసక పీటీయం శివప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు. బుద్ధునికొండలో బుద్ధుని తలనరికిన దుర్ఘటనపై గురువారం మదనపల్లెలోని న్యూ అంబేద్కర్ సర్కిల్ వద్ద బాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు.పీటీయం శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈనిరసన దీక్షలో సిపిఐ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ తోపు కృష్ణప్ప,సీపీఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి. శ్రీనివాసులు తదితరులు పాల్గొని,బుద్ధుని తలనరికిన ఘటనను తీవ్రంగా ఖండించారు.పోలీసుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు.దోషులను గుర్తించి వెంటనే అరెస్టు చేయకపోతే,బాస్ సంస్థతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఉదయం 11-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ జరిగిన ఈ నిరసన దీక్షలో బాస్ కేంద్ర కమిటీ ప్రతినిధి కె.వి. రమణ,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్,రాష్ట్ర కోశాధికారి నీరుగట్టి రమణ,జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్ల బయన్న, స్థానిక నాయకులు జీవీరమణ, కృష్ణ,జనార్దన్, రెడ్డెప్ప,సింగన్న,రెడ్డిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసుకున్న డాక్టర్లుకు శాశ్వత రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసుకున్న డాక్టర్లుకు శాశ్వత రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్టిఆర్ వైద్య విశ్వవిద్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. తరలించినవారుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్న కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రావు, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్, ప్రసాద్, కుషాల్, పెదబాబు, పీడీ ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి వినోద్, రాష్ట్రసహాయ కార్యదర్శి రాజేష్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి, వైఎస్సార్సీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర అరెస్టు అయ్యారు. 70 మంది మెడికల్ విద్యార్థులను అరెస్టు చేసారు.

# ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలి

**కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**




**కుప్పం,( రిపబ్లిక్ న్యూస్),జూలై 03:**
ఇకపై,ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేటశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. " పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీ-నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి." అని చంద్రబాబు చెప్పారు.

**టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి**

"ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5-6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం." అని టీడీపీ అధినేత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న 6 గురు కానిస్టేబుల్స్ కు సన్మానం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై వెళ్తున్న 6గురు కానిస్టేబుల్స్ కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఏసిపి తిలక్ సీఐ నాయుడు హాజరయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో విధి నిర్వహణ లో భాగంగా ఇన్నాళ్లుగా క్రమ శిక్షణ బాధ్యతతో విధి నిర్వహణ లో విశేష సేవలను అందించి బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్ల కు పుష్పగుచ్చాలతో శాలువాలతో సత్కరించారు. మరో స్టేషన్ పరిధిలో కూడా ప్రజలకు విశేష సేవలు అందించాలని ప్రజల, అధికారుల మన్నలను పొందా లని ఫ్రెండ్లీ పోలీసుగా ఉండాలని ఆకాంక్షించారు అధికారులు.

# రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపిన కలెక్టర్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్):**
కంచికచర్ల మండలం పరిటాల గ్రామ క్రషర్ లవద్ద నిరసన చేపట్టిన రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రైతులు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ లక్ష్మి షా దృష్టికి తీసుకెళ్లిన రైతులు. సమస్యలను పరిష్కరిస్తామని తెలిపిన కలెక్టర్. సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి, క్రషర్ల యాజమాన్యంతో మాట్లాడి రైతులకి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని హామీ.నిబంధనలకి విరుద్ధంగా ఉన్న క్రషర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా.

# బుద్ధుని కొండలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు**



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్ )జూలై 3**అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి పంచాయతీలోని బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహాలపై పలుమార్లుగా దాడులకు పాల్పడుతున్న ముస్కరులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు గారు డిమాండ్ చేశారు. గత రెండు మూడు రోజుల క్రితం బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహం తల నరికి చేతిలో పెట్టి విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేసిన ముష్కరులను పోలీసులు గుర్తించాలని... గతంలో ఎలాంటి పటిష్టమైన చర్యలు పోలీసు వారు చేపట్టకపోవడం వల్ల మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్నాయని మీరు వాపోయారు. నేడు బుద్ధుని కొండను బహుజనసేన బృందం సందర్శించి జరిగిన సంఘటనను పరిశీలన చేసి విచారం వ్యక్తం చేశారు. మదనపల్లి శాంతి భద్రతలకు నిలయంగా, మతసామరస్యానికి ఆదర్శంగా... హిందువులకు బసినికొండ, మహమ్మదీయులకు వన్నూరు సాబ్ గుట్ట, బుద్ధిష్టులకు అంబేద్కరిస్టులకు బుద్ధుని కొండ ఇలా సామరస్యానికి ప్రత్యేకంగా ఉన్నాయని వీరు కొనియాడారు. గతంలో బుద్ధుని కొండపై జరిగిన దాడుల పట్ల.. పోలీసుల చర్యలు పటిష్టంగా లేకపోవడం వల్ల.. దుండగులను గుర్తించకపోవడం వల్ల, ఇలాంటి చర్యలు పునరావృతం అవుతున్నాయని ఇప్పటికైనా పోలీస్ డిపార్ట్మెంట్ తక్షణమే స్పందించి పటిష్టమైన చర్యలు భద్రతా ఏర్పాట్లు చేయాలని వీరు సూచించారు. ఈ విషయం దేశవ్యాప్తంగా నే కాకుండా ప్రపంచంలో ఉన్న బుద్ధిష్టు అందరికీ సమాచారం వెళుతుందని.. రాష్ట్రవ్యాప్తంగా బుద్ధిష్ట సంఘాలన్నీ కూడా సందర్శించే పరిస్థితి ఉందని ఇది రాష్ట్ర సమస్య గా మారబోతుందని వీరు హెచ్చరించారు. ఈ బుద్ధినికొండ స%శీ%దర్శన కార్యక్రమంలో.. బహుజన సేన నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, రాఘవేంద్ర యాదవ్, కుమ్మ హరిబాబు, బీసీ నాయకులు జయశంకర్, బురుజు శివశంకర్, మైనార్టీ నాయకులు నూర్ ఆలాం, క్రిస్టియన్ నాయకుడు మిథున్ కుమార్, భాను ప్రకాష్, సొట్ట రెడ్ శేఖర్, మావిళ్ళ వెంకటేష్ పలక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయండి

**పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 03**మదనపల్లె సైదాపేటలో రూ.15 లక్షలతో మురుగు నీటి కాలువలు,రూ.14 లక్షలతో తాగునీటి ప్లాంట్ నిర్మించనున్నారు. సంబంధిత పనులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా గురువారం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజా చేసే కార్యక్రమంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి లు నిర్వహించడం జరిగింది. అభివృద్ధి పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ మదనపల్లిలో ఎనలేని సేవలను అందించడమే లక్ష్యంగా చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమాలు పట్టణంలో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడమే కాక,ప్రజల జీవన ప్రమాణాలను కూడా పెంచుతాయన్ని చెప్పారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో వివిధ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో 204 అన్నక్యాంటీన్ లను పునర్ధరించి పేదల కడుపు నింపిన కూటమి ప్రభుత్వం..!





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**రెండవ రోజు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామంలో పాల్గొన్న నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్నారని వీరాస్వామి వివరించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని, వారి అభిప్రాయన సేకరించి, సంవత్సర కాలంలో ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనులు గురించి స్థానిక ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సజ్జ అజయ్, అడవి రావులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారు రోశయ్య, ఎస్సీ సెల్ నాయకులు పెసరమల్లి మరియదాస్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొండూరు నరసింహారావు, నందిగామ మండల మైనార్టీ నాయకులు ఎస్. కె నాగుల మీర, వేల్పుల రవి, రంగిశెట్టి పూర్ణచంద్రరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 240 కేజీల రేషన్ బియ్యం సీజ్



**కృష్ణా జిల్లా అవనిగడ్డ ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలంలో చల్లపల్లి గ్రామానికి చెందిన వేముల హరికృష్ణ యస్/ఆఫ్ సుబ్బారావు, ఏ/48, సి/గౌడ, అను అతను అక్రమంగా పి డి యస్ రేషన్ బియ్యం కలిగి ఉన్నట్లు రాబడిన సమాచారం ప్రకారం డి యస్ పి టి. విద్యశ్రీ టీమ్ ఆధ్వర్యంలో చల్లపల్లి యస్ ఐ సదరు హరికృష్ణ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండీ 240 కేజీల రేషన్ బియ్యం సీజ్ చేయడమైనది.

# ఎట్టకేలకు బస్సు ప్రయాణం మొదలైంది



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):**బజార్ హతన్నూర్ మండలంలోని వివిధ గ్రామలైన బోస్రా, దేగామా, టెంబీ, మంజీరం తండా, జాతర్ల గ్రామాల నుండి అనేకమంది విద్యార్థులు బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు వెళ్తుంటారు. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ప్రయివేటు వాహనాల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తుండటం మరియు కాలినడకన వెళ్ళడంతో సమస్యను గుర్తించిన బిజెపి నాయకులు ఆర్టీసీ అధికారులను కలిసి సమస్యను విన్నవించి బస్సు ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తి మేరకు గురువారం బస్సును ప్రారంభించారు. దేగామా గ్రామానికి చేరుకున్న బస్సుకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు వెంకన్న, నానంరమణ, బొడ్డు బోజరెడ్డి లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# న్యాయం చేసే విధంగా చూడాలి ..




**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిన్న జిల్లా పాలనాధికారి నియమించినఎస్సీ, ఎస్టీ, జిల్లా విజిలెన్స్ కమిటీలో ఐదుగురు సభ్యులకు ముగ్గురు ఎస్టికి, రెండు ఎస్సీకి ఇచ్చారు మాకు అభ్యంతరం లేదు కానీ అందులో దళిత జనాభాలో మెజార్టీ మాదిగలకు అవకాశం కల్పించకుండా తీవ్రమైన అన్యాయం నిర్లక్ష్యం చేశారు ఇది మా ఆవేదన జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సాంఘిక అసమానతలతో నిత్యం ఏదో ఒకచోట కుల వివక్షకు,అన్యాయాలకు దౌర్జన్యాలకు, అవమానాలకు, ఈసడింపులకు, గురవుతున్నది క్రైమ్ గణాంకాల ప్రకారం మాదిగలే ఎక్కువ ఉంటారు.మా వర్గాల పక్షాన ఆ యొక్క కమిటీలో చోటు కల్పించకుండా మా గొంతు వినిపించకుండా న్యాయం ఏ విధంగా చేస్తారో సమాధానం చెప్పాలి ఇందులో ఎస్టి లంబాడి సామాజిక వర్గం వారికి కూడా అవకాశం రాలేదు కారణమేంది, ఇకనైనా కమిటీలో అవకాశం కల్పించండి లేనిపక్షంలో కమిటీని పూర్తిగా రద్దు చేసి మరో మారు అందరికీ సామాజిక న్యాయం జరిగే విధంగా కమిటీని నియమించండి,, లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్యులకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తప్పకుండా ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నాము ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ, మండల అధ్యక్షులు, చిట్టి రవి మాదిగ, జన్నారపు సాయి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కల్లేపల్లి రాజు మాదిగ, కాశీపాక విష్ణు మాదిగ, నల్ల గంగన్న మాదిగ, బరుకుంట ఎర్రన్న మాదిగ, దర్శనాల పోశెట్టి మాదిగ, సుంకే అనిల్ మాదిగ, ఆరెపల్లి రవి మాదిగ, గంగాధరీ గంగయ్య మాదిగ,ఆశన్న తదితరులు పాల్గొన్నారు..

# పేరు ఉచితం - వసూల్ డబుల్

## పెంచిన టికెట్టు ధర తగ్గించాలి - ఆర్టీసీ టికెట్ల భారీ పెంచడాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ నాయకులు మాజార్

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఇటీవల పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుకే ఉచిత బస్ టికెట్ చేసి మహిళల టికెట్లను మగవారిపై వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు గతంలో రూ. 30 ఉన్న టికెట్టును ఇప్పుడు ఏకంగా రూ. 20 పెంచి రూ. 50 వసూలు చేస్తున్నారని ఇది మహిళల పేరిట ఉచితం అని మగవారి దగ్గర ఇద్దరి డబ్బులను వసూలు చేస్తున్నారని అన్నారు. ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు ప్రతీ రోజు సుమారు 200 మందే ప్రయాణిస్తే ఒక్కో వ్యక్తిపై రోజుకు రూ. 40/- నెలకు రూ. 1200/- సంవత్సరానికి రూ. 14,400/- 3 సంవత్సరాలకు రూ. 43,200/- ఒక వ్యక్తిపై భారం పడగా సుమారు 200 మంది మాత్రమే ప్రయాణిస్తే రూ. 8,640,000/- ఈ ప్రభుత్వం



అదనంగా భారం వేస్తుందని మండిపడ్డారు. ఒక్క ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకే రెండు వందల మంది ప్రయాణికులు అయితే ఆదిలాబాద్ జిల్లాలో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారు, రాష్ట్రం మొత్తంలో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారు. ఇలా రాష్ట్రం మంతటా ఎన్నో కోట్ల భారం అమాయకమైన ప్రయాణికుల మీద వేస్తుందని అని అన్నారు. ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు ఎలాంటి కొత్త టోల్ గెట్ రాలేదని, రాష్ట్రంలో ఎలాంటి డీజిల్ ధరలు పెరగలేదని అయిన బస్ చార్జీలు ఇంతటి పెద్ద మొత్తంలో పెంచి ప్రయాణికుల నడ్డి విరుస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వానికి నిజంగా మహిళలకు ఉచిత బస్సు ఇచ్చే ఉద్యేశం ఉంటే మగవారిపై టికెట్లను పెంచి డబుల్ టికెట్లు వసూలు చేసి ఉండేది కాదని అన్నారు. దీనితో పెంచిన బస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

# దేశంలో మరో స్వదేశీ ఉద్యమం చేయాలి.

## స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ టి.ప్రభాకర్ రెడ్డి -దేశంలో తయారయ్య వస్తువులను కొనుగోలు చేయాలి

## ఆన్లైన్ యాప్ మార్కెట్లను ప్రోత్సహించకండి -పాఠశాల విద్యార్థులకు అవగాహన







**తాండూరు జూలై 3 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రస్తుతం దేశంలో స్వదేశీ ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని తాండూరు విభాగ్ స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ టి.ప్రభాకర్ రెడ్డి అన్నారు.స్వదేశీ జాగరణ్ మంచ్ ఆద్వర్యంలో గురువారం తాండూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో స్వదేశీ వస్తువుల వినియోగం, అవశ్యకత పై విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో విభాగ్ స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ టి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..

ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులను వాడాలన్నారు. భారత దేశం ప్రపంచ మానవాళికి అదర్శంగా నిలువాలని, స్వదేశీ జాగరణ మంచ్ దేశంలోని రైతులను, వ్యాపారులను, కార్మికులను సంఘటితం చేసి దేశీ వస్తువులను వాడాలని, వాటి ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి,నూతన ఉద్యోగ అవకాశాలు యువతకు లభించి మరింత స్థానిక వస్తువులకు డిమాండ్ పెగిరితే అభివృద్ధి చేందుతున్నారు. సదేశీ సురక్ష స్వావలంబన్, అభియాన్ సాధించే దిశగా ముందుకు వెళ్లాలన్నారు.ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు విదేశీ వస్తువులు వాడుతూ స్వదేశీ ఆర్థిక వ్యవస్థను కొల్లకొడుతున్నామన్నారు. చైనా, టర్కీ, అమోరికా వస్తువులు వాడొద్ద న్నారు. ప్రపంచంలో భారత్ 3వ ఆర్థిక దేశంగా ఎదగడానికి మనం వాడే వస్తువుల నుండి మొదలుకొని స్వదేశీ పరిజ్ఞానంతో స్వదేశీ ఉత్పత్తులు మరింతగా బయటకు రావాలన్నారు. పేద్ద మాల్స్ వస్తువులు కొనుగోలు చేయకుండా ఊర్లలో ఉండే దుకాణాల్లో వస్తువులు కొంటే స్వయం ఉపాధి పొందే వ్యక్తులను ప్రోత్సహించినట్లుఅవుతుందని తెలియజేశారు అలాగే ఆన్లైన్ మార్కెటింగ్లో పాతుకుపోయిన ఫ్లిప్కార్టు, అమోజాన్, స్విగ్గి, జోమాటో విదేశీ కంపనీలకు వంత వాడకుండా దగ్గరలోని దుకాణాల్లో వస్తువులను కొనుగోలు చేయాలన్నారు. ఇలా మన ఊరిలో మన దేశంలో తయారయ్య వస్తువులు మనం కొనుగోలు చేసే విధంగా అందరికీ అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్ కుమార్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కల్హేర్ మండలం తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై04రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కృష్ణాపూర్ విలేజ్ కి చెందిన కర్రే జకరయ్య సుశీల కుమారునీ పెండ్లి కృష్ణాపూర్ విలేజ్ లో జరిగినందున నూతన వధూవరులను ఆశీర్వదించిన తాజా మాజీ జెడ్పిటిసి ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు హాలీ కృష్ణాపూర్ మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి పండరి ,కృష్ణాపూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి ,కృష్ణాపూర్ ఎక్స్ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,జైపాల్ రెడ్డి,వెంకయ్య,మల్లయ్య,శ్రీనివాస్,అబ్రహం,తదితరులు ఉన్నారు.

# రిటైర్డ్ ఎస్. ఐ.అబ్దుల్ కరీం పార్థివ దేహానికి నివాళులర్పించి ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,బాన్సువాడ జులై04రిపబ్లిక్ న్యూస్లి**

బాన్సువాడ నియోజకవర్గంబాన్సువాడ పట్టణ కేంద్రంలోని మిస్రి గల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ ఖాదర్ గారి తండ్రి , రిటైర్డ్ ఎస్. ఐ.అబ్దుల్ కరీం, అనారోగ్యం కారణంగా ఈ రోజు ఉదయం కన్నుమూశారు .వారి స్వ గృహం లో వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు , మరియు మాజీ జిల్లా కాప్షన్ అలి బిన్ అబ్దుల్ల , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలిక్ గారు మాజీ ఎంపిపి ఎజాజ్ గారు వహబ్ , ఇలియాస్ అలీ గారు గౌస్ దావూద్ షోయెబ్ తదితరులు పాల్గొన్నారు

# జులై 4 ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారి సభను దిగ్విజయం చేద్దాం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై04రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంజూలై 4 మధ్యాహ్నం 3 గంటలకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నేతలతో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు .గ్రామస్థాయి అధ్యక్షులతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు మహిళా కాంగ్రెస్ నాయకులకు బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ, నాయకులకు, మహిళా కాంగ్రెస్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు,ఎన్.ఎస్.యు.ఐ నాయకులు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు కావున నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి .

# విరబూసిన బ్రహ్మకమలాలు

## ప్రభుత్వ విరమణ ఉద్యోగి సుదర్శన్ ఇంట్లో బ్రహ్మకమలాలు



**తాండూరు, జూలై 3 (రిపబ్లిక్ న్యూస్):**

తాండూరులోని ఎక్సైజ్ ఆఫీస్ సమీంలో గల ప్రభుత్వ విరమణ ఉద్యోగి సుదర్శన్ ఇంట్లో బ్రహ్మకమలాలు విరబూశాయి. గురువారం రాత్రి రెండు బ్రహ్మకమాలాలు పూయడంతో ఇంటి యజమానులు తోటి మహిళలతో కలిసి పూజలు నిర్వహించారు. బ్రహ్మ కమలాలకు ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందన్నారు.






## పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్‌లో

# ఆటో డ్రైవర్ దారుణ హత్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై04రిపబ్లిక్ న్యూస్**

పెద్ద శంకరంపేట మండలం లో వ్యక్తి దారుణ హత్కు గురైన సంఘటన పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన తోట సుధాకర్ (45) ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంటి ఆరుబయట నిద్రించగా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి తోట సుధాకర్ పై దాడి చేయడంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయమే సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అల్లాదుర్గం సీఐ రేణుక పెద్ద శంకరంపేట, అల్లాదుర్గం ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి, శంకర్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పోలీసు జాగిలాలు, క్లూస్ టీంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య ఇటీవలే మరణించగా ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై04రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండల మైనెల్లి కిషన్ నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ మాజీ సర్పంచ్ గణపతి అనారోగ్యంతో చికిత్స పొంది కోలుకొని ఇంటికీ వచ్చిన విషయం తెలుసుకొని ఈరోజు వారికీ మరియు కుటుంబ సభ్యులకు పరామర్శించి దైర్యం గా ఉండాలని తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, వారితోపాటు %జ్ఝుఎం% వైస్ చేర్మెన్ అంజిరెడ్డి. పండరినాథ్ రావ్ పాటిల్ మాజీ ఎంపీటీసీ,సంజీవ్ పాటిల్ మాజీ సర్పంచ్, విఠల్ నాయక్ ,అనిల్ రెడ్డి,బీ రాజు తదితరులు పాల్గొన్నారు .

### జులై 06 వ తేదీ నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో

# నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

### . 13 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో

### రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక

**నంద్యాల జూలై 3( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 06 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల కు నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో నంద్యాల జిల్లా స్థాయి 13 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ సాయి రోహిత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 05 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు నెల 2, 3 వ తేదీల్లో కృష్ణా డిస్ట్రిక్ట్ మచిలీపట్నం లో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఇతర వివరాలకు నెంబర్ 9010451585 సంప్రదించవలెనని కోరారు.

# సుపరిపాలన అందించడమే లక్ష్యం

### - కేసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ రామలింగారెడ్డి

### కడమల కాల్వలో ఇంటింటికి టిడిపి




**బండి ఆత్మకూరు, జులై 3, (రిపబ్లిక్ న్యూస్): –** రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని సీసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గురువారం మండలంలోని కడమల కాల్వ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి కృష్ణారెడ్డిలు స్థానిక టిడిపి నాయకులతో కలిసి గ్రామంలోని గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకుని అక్కడి నుంచే వాట్సాప్ ఈ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యదర్శి చలమయ్య గ్రామ నాయకులు మదన భూపాల్ నాయుడు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ సుబ్బ లక్ష్మయ్య, యూనిట్ ఇన్చార్జి పాపయ్య, బూతు ఇంచార్జి మద్దిలేటి, మల్లీ, చంద్ర, సుబ్బరాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల

### - సహాయ సంచాలకులు డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు



గొర్రెలకు మందు తాపిస్తున్న డాక్టర్ అనూష

**బండి ఆత్మకూరు, జులై 3, (రిపబ్లిక్ న్యూస్): –** గొర్రెల కాపరులు జీవాల ఎదుగుదల కోసం నట్టల నివారణ మందు తప్పనిసరిగా తాపించాలని పశుసంవర్ధక శాఖ వెలుగోడు సహాయ సంచాలకులు డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు, బండి ఆత్మకూరు పశువైద్యాధికారిని డాక్టర్ ఎన్.అనుష, పార్నపల్లి పశు వైద్యాధికారిని డాక్టర్ జోష్ణ లు సూచించారు. నట్టల నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఉచిత మందు పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం బండి ఆత్మకూరు పశు వైద్య కేంద్రం పరిధిలోని మండలంలోని భోజనం, లింగాపురం, పార్నపల్లి పశు వైద్య కేంద్రం పరిధిలోని సింగవరం గ్రామాల్లో వేరువేరుగా శిబిరాలు నిర్వహించి గొర్రెలు, మేకలు, పొట్టేళ్లకు నట్టల నివారణ మందు తాపించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు ఆయా గ్రామాల్లో గొర్రెల కాపరులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జీవాలు నేలకు దగ్గరగా మేత మేయడం వల్ల ఈ సమస్య వస్తుందన్నారు. జీవాల్లో నట్టల బెడద సాధారణమే అయినప్పటికీ జీవాల్లో ఎదుగుదల అంతంత మాత్రమే ఉంటుందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గొర్రెల కాపరులు తప్పనిసరిగా జీవాలకు నట్టల నివారణ మందు తాపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోండి:డిఎస్పీ ఉపేంద్ర బాబు




మంత్రాలయం జూలై4(రిపబ్లిక్ న్యూస్):–కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం కేంద్రమైన పల్లెపాడు గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు ఆధ్వర్యంలో కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ్, కోసి ఎస్ఐ హనుమంత రెడ్డి మొహరం పండుగను ఆనందోత్సవాలతో అలాగే పార్టీలకతీతంగా కలిసిమెలిసి మొహర్రం పండుగను జాపుకోవాలని తెలిపారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సోదర భావంతో జరుపుకోవాలని ఆదేశించడం అయింది.అదేవిధంగా సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలు, మహిళల పట్ల జరుగుతున్న నేరాల గురించి తెలుపుతూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడమైనది.ఈకార్యక్రమములో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూలు రైల్వే స్టేషన్ , రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు....

### ఎవరైనా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

### -అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై)**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ కర్నూలు పోలీసులకు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా కర్నూలు రైల్వేస్టేషన్ లో మీడియాతో మాట్లాడారు.కర్నూలు పోలీసులు , ఈగల్ టీ%శీ% , స్పెషల్ పార్టీ పోలీసులు , డాగ్స్ స్క్వాడ్ బృందాలు, రైల్వే ఆర్‌పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు సంయుక్తంగా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు కర్నూలు రైల్వేస్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు.కర్ణాటక రాష్ట్రం నుండి ఉత్తరాఖండ్ రాష్ట్రం కు కర్నూలు మీదుగా వెళ్లే యశ్వంతపూర్ %శీ% యోగి నగరి రిషికేష్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 06597 ) జనరల్ బోగి నుండి ఎసి బోగిలను అన్నింటిని తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటివి లభ్యం కాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. జిల్లా కు ఒక ట్రైన్ ను కేటాయించి తనిఖీలు చేయాలని ఆదేశాలున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గంజాయి, మత్త పదార్ధాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టామన్నారు.
గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1972ను ఏర్పాటు చేశారని, ఈ నెంబర్‌కు సమాచారం అందిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం కర్నూల్ రైల్వే స్టేషన్ లోని పార్సిల్ కార్యాలయంలో డాగ్స్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అడిషనల్



ఎస్పీ అడ్మిన్ తో పాటు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజారావు, అబ్దుల్ గౌస్, గుణశేఖర్ బాబు, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# చంద్రబాబు సుపరిపాలనా

# ‘ సంక్షేమ ఫలాలు అందరికీ’

### రాష్ట్రంలో కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వమే

### మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో నూతన ఒరవడిని సృష్టించాం -అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అనంతపురం,కల్చరల్ , జులై 03 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
అర్బన్ నియోజకవర్గం,రుద్రంపేట పంచాయతీ పరిధిలోని చంద్రబాబు కాలనీ వాసులకు ముప్పై సంవత్సరాల సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారని హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు– ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఆయన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు.
కొందరు తమకు ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు సుపరిపాలనా ‘ సంక్షేమ ఫలాలు అందరికీ” అందజేస్తామని ఎమ్మెల్యే దగ్గుబాటి తెలియజేశారు.

### చచ్చిపోతారంటే ట్రాన్స్ ఫార్మర్ మార్చాలా అంటూ ఎగతాళి ... మహిళ ఉద్వేగపు కన్నీళ్లకు పరిష్కారం

స్థానికంగా ఉన్న సమస్యలను మరికొందరు ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని కారణాలతో పథకాలు అందని వారి వివరాలను కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి సేకరించారు. మరోవైపు గతంలో మీ ఇంటికి–మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో తమకు ట్రాన్స్ ఫార్మర్ సమస్య ఉందని ఓ మహిళ చెప్పగా దానిని పరిష్కరించడంతో పాటు కాలనీలో విద్యుత్ లైన్లను మార్చేందుకు అధికారులు దృష్టి సారించి సిబ్బందితో పని చేయించాలన్నారు. మహిళ ఒకింత ఉద్వేగంగా మాట్లాడుతూ గతంలో తన ఇంటి పక్కన ట్రాన్స్ ఫార్మర్ ఉందని ప్రాణాపాయ స్థితిలో ఉన్నామని చెబితే మీరు ఐదు మంది చచ్చిపోతారంటే ట్రాన్స్ ఫార్మర్ మార్చాలా అంటూ ఎగతాళి చేశారని గుర్తు చేసుకున్నారు. అదే ఎమ్మెల్యే దగ్గుపాటికి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సమస్యను పరిష్కరించాలన్నారు. తాము ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుమన్నారు. అన్నదాత సుఖీభవ, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను రెండు నెలల లోపు అమలు చేస్తామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి అమరావతి నిర్మాణం పూర్తి చేయకుండా మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారన్నారు.

### లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే 40 వేల కోట్లకు పైగా అమరావతిలో ఖర్చుచేసి వేగంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. 2029 సంవత్సరానికి అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు విషయంలో గత ఐదేళ్లలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2027 కల్లా పూర్తి చేసే విధంగా పనులు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారని 8.50 లక్షల మందికి ఉద్యోగాలు కూడా కల్పించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించి 2,500 మందికి ఉద్యోగాలు కల్పించామని తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయన్నారు.మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో నూతన ఒరవడిని సృష్టించామని, కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ మార్పులకు మంత్రి నారా లోకేష్ తో తొలి అడుగుకు నాంది అని సంతోషం వ్యక్తం చేశారు.
తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అందజేశామన్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధిని సరిగా చెప్పుకోలేక పోయామని ... ఈ సారి ఆ తప్పు జరగనివ్వమని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్,మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పి ఎల్ ఎన్ మూర్తి, భక్తవత్సలం నాయుడు, వడ్డే భవాని, తదితరులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com